క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బాలానగర్: డివిజన్ పరిధిలోని శ్రీకళ్యాణినగర్‌లోని శ్రీసాయి నాగేంద్రాలయ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం బాబా అభిషేకం, గురుచరిత పారాయణం, అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునీల్‌కుమార్, కోశాధికారి కె.యుగంధర్, ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రగతి మహిళా కళాశాల వార్షికోత్సవం

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని ప్రగతి జూనియర్, డిగ్రీ మహిళా కళాశాల వార్షికోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ ఎస్. రవీందర్ రావు హాజరై మాట్లాడారు. మారుతున్న సమాజానికి తగినట్లు ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు తమ కళాశాలలో అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు విద్యావంతులుగా మారినప్పుడే మహిళా సాధికారిత సాధ్యమన్నారు. ప్రగతి విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన అనేక మంది ఉన్నత రంగాల్లో రాణించడం గర్వకారణంగా ఉందన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్‌కి చెందిన డాక్టర్ జి. నాగయ్య, రంగారావు, విజయాదేవి, సురేఖ, ప్రిన్సిపాల్స్ అనురాధ, బిందు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాఫ్ట్ బాల్ పోటీలకు సీఎంఆర్ విద్యార్థిని

మూసాపేట: పంజాబ్ యూనివర్సిటీలో ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు ఆల్ ఇండియా ఇంటర్ వర్సిటీ సాఫ్ట్ బాల్ మహిళల చాంపియన్‌షిప్ పోటీలు జరుగనున్నాయి. ఆలివ్స్‌కాలనీ నివాసం ఉంటున్న గడ్డి రాజ్‌కుమార్ యాదవ్, సంధ్యారాణి దంపంతుల కుమార్తె భవ్యశ్రీ ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ కుమార్తె మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సీఎంఆర్ కళాశాల డీన్, అధ్యాపక బృందం, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీధర్, యుగంధర్ అభినందనలు తెలిపారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

మోతీనగర్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగంను స్థానిక నాయకులు సన్మానించారు.

◆ కూకట్‌పల్లి: మహిళా దినోత్సవం పురస్కరించుకొని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మల మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో మంగళవారం పారిశుద్ధ్య మహిళా సిబ్బందిని శాలువాలతో సత్కరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.


గాయత్రినగర్‌లో...

రంగ్ దే..

అంబరాన్నంటిన హోలీ సంబరాలు

కూకట్‌పల్లి నియోజకవర్గంలో హోలీ సంబరాలు మంగళవారం అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా అనే తేడా అందురూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కాలనీలు, బస్తీల్లో కామ దహనాలు చేశారు. ఉదయం నుంచి రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలతో స్థానికులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొనడం విశేషం.

– కూకట్‌పల్లి


ఆంజనేయనగర్‌లో...


పాపిరెడ్డినగర్ ఏ-బ్లాక్‌లో..


వివేకానందనగర్‌లో..


పాపిరెడ్డినగర్‌లో..


చిన్నారులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


భూదేవి హిల్స్‌లో...


ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..


హోలీ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

పరికి చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలి

పరికి చెరువు పరిరక్షణ సమితి సభ్యులు

ఆల్విన్‌కాలనీ: పరికి చెరువును కబ్జాదారుల నుంచి కాపాడి మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని పరికి చెరువు పరిరక్షణ సమితి సభ్యులు మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వినతిపత్రంతో కోరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ భూదేవిహిల్స్ ఆనుకొని ఉన్న పరికి చెరువు సుమారు 50 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ చెరువులో ప్రైవేట్ వ్యక్తులు ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా ఇళ్ల నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి చెరువును పూడ్చి కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

◆ మండల అధికారులు టిప్పర్లను, ట్రాక్టర్లను గుర్తించి పోలీస్ కేసులు పెడుతున్నప్పటికి ఆగడం లేదన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ దిమ్మెలు కూడా కనిపించకుండా తొలగించారని పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారుల అలసత్వం కారణంగా పూర్తిగా చెరువు కనుమరుగై పోతోందన్నారు.

◆ మండల అధికారులు అనేకసార్లు కబ్జాలకు పాల్పడిన ప్రాంతాల్లో కూల్చివేతలు చేపట్టినా కూడా ఆక్రమణలు ఆగడం లేదు.

◆ నిజాం నవాబులు గొలుసు కట్టు చెరువుగా పంట పొలాలకు, తాగునీటికి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరికి చెరువును ఏర్పాటు చేశారని వినతిపత్రంలో తెలిపారు. పరికి చెరువులో పేరుకు పోయిన గుర్రపుడెక్క, చెత్తాచెదారంతో దోమలు వృద్ధి చెంది కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని పేర్కొన్నారు.

◆ వెంటనే గుర్రపు డెక్కను తొలగించి సుందరీకరణ పనులు చేపట్టి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల యాదగిరి, సత్యనారాయణ, సుదర్శన్, నాగేశ్వరరావు, ప్రసాద్, పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.


పరికి చెరువును కాపాడాలని ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న సమితి సభ్యులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

భాగ్యనగర్‌కాలనీ: ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పదస్థితిలో గుంతలో పడి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో పొందుతూ మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కైత్లాపూర్‌లోని కొత్త ఫ్లై ఓవర్ మెట్ల మార్గం వద్ద గుర్తు తెలియని వ్యక్తి గుంతలో పడి ఉన్నాడు. తలకు, కాళ్లకు గాయాలు కావడంతో స్థానికులు గమనించి కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందజేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గుంతలో పడిపోయిన వ్యక్తిని బయటికి తీసి వివరాలు సేకరించగా అతని వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. సుమారు 30 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని 108 సహాయంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.